
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
20 ఏప్రిల్ 2026
పేజీలు : 8



# సుల్తానాబాద్ అభివృద్ధికి మరో అడుగు

## ఈనెల 21న మినీ ట్యాంక్ బండ్ కు శంకుస్థాపన

**సుల్తానాబాద్,ఏప్రిల్ 19(జనంసాక్షి) :**
ఈ నెల 21న ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి జరగబోయే శంకుస్థాపన స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ రాధాకృష్ణ కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్ గా దాసు మంజుల రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ సుల్తానాబాద్ సుందరీకరణ లో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్ద ఉర చెరువును మినీ ట్యాంక్బండ్ గా నిర్మాణం చేస్తానని హామీ నెరవేర్చడంలో భాగంగా 8 కోట్ల 77 లక్షలు మంజూరు చేయించగా,ఈనెల 21న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు హాజరవుతారని కౌన్సిలర్లు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.







## ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ఛాంపియన్...!

**ఎలిగేడు,ఏప్రిల్ 19(జనంసాక్షి) :**
ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ లో ఎలిగేడు మండలం చాంపియన్లుగా నిలిచింది. ఎఫ్ ఎల్ ఎన్ ఛాంపియన్ లుగా ఎలిగేడు మండలం రాములపల్లి సుల్తాన్ పూర్ గ్రామాల లోని పాఠశాలలు నిలిచాయి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు ఈ అకాడమిక్ ఇయర్ ఎఫ్ ఎల్ ఎన్ లో ఇచ్చిన లక్ష్యాల మేరకు మండల పరిధిలో ఉన్న సుల్తానాపూర్ రాములపల్లి గ్రామాల్లో ని పాఠ శాలలు ఆ లక్ష్యాలను చేరుకొని ఎఫ ఎల్ ఎన్ ఛాంపియన్ లుగా నిలిచినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లో జరిగిన జిల్లా స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ సమావేశము లో ప్రకటించి సుల్తానాపూర్, రాములపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమం గురించి జిల్లా కలెక్టర్ వివరిస్తూ దీనిని తెలుగులో "పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం" అని అంటారు. ఇది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు (ముఖ్యంగా 3వ తరగతి నాటికి) చదవడం,రాయడం,సాధారణ గణితం (కూడికలు,తీసివేతలు) నేర్పించే ఒక విద్యా కార్యక్రమం అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కలెక్టర్ తో పాటు,మండల విద్యాధికారి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ముకుంద రెడ్డి పేద ప్రజల ప్రజా ప్రతినిది

**సుల్తానాబాద్,ఏప్రిల్ 19(జనం సాక్షి):**
సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత గీట్ల ముకుంద రెడ్డి 12వ వర్ధంతి ని పురస్కరించుకొని సుల్తానాబాద్ లో గిట్ల ముకుంద రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజలకు ముకుంద రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివ న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుతొ గ్రికొండ ప్రభాకర్, చింతల రాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి మోబిన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, గరిగే శ్రీనివాస్, దున్నపోతుల రాజయ్య, రఫిక్,మాజీ ఎంపిటిసి సభ్యులు పల్లా సురేష్, మార్కెట్ డైరెక్టర్ కందునూరి పోషన్న, అమీర్ శెట్టి రాజలింగం, గజ బీం కార్ శ్రీనివాస్, మేన్గాని శ్రీనివాస్,పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కుక్క కరిచిన చిన్న బాబుకు ప్రభుత్వ ఆసుపత్రిలో

# మెరుగైన సర్జరీ తో చికిత్స

### కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి కుటుంబ సభ్యులు సూపరిండెంట్ అండ్ వైద్య బృందానికి

**పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంవత్సరం వయసున్నచిన్నారిని వాళ్ళ ఊర్లో కుక్క తీవ్రంగా కరవడం జరిగింది. వెంటనే ఆ బాబును వాళ్ళ తల్లి దండ్రులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. స్పందించిన పిల్లల డాక్టర్లు ఆ బాబును అడ్మిట్ చేసుకొని చికిత్స ప్రారంభించారు.(ఏ ఆర్ వి ఇంజక్షన్)తో సహా ఖరీదైన ఇమ్మునోగ్లోబులిన్ ఇంజెక్షన్ ఇవ్వడం జరిగింది. వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేపించి ఆదివారం ఆ బాబుకు తగిన జాగ్రత్తలు తీసుకొని కుక్క కరిచిన తీవ్ర గాయాల కు తగిన శస్త్ర చికిత్స చేసి ఆ బాలుడి కి పూర్తి ఉపశమనం కల్పించారు. ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న డాక్టర్ కుమారస్వామి, జనరల్ సర్జన్ మరియు డాక్టర్ రామం, అనస్థీషియా వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు, మరియు ఆ బాబు యొక్క తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు.





# సినినటుడు ప్రకాష్ రాజ్ పై కేసు నమోదు చేసి చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

## బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్

సుల్తానాబాద్,ఏప్రిల్ 19(జనంసాక్షి) :
కేరళ రాష్ట్రంలో జరిగిన ఒక మీడియా సమావేశంలో సీనినటుడు ప్రకాష్ రాజ్ హిందూ ఆరాధ్య దేవుళ్లయిన శ్రీరాముడు, సీతా మాత, లక్ష్మణుల వారిపై అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ప్రకాష్ రాజ్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ కు బీజేపీ నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భం గా బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ రామాయణాన్ని అవమానిస్తూ, హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు వలస కూలీలు అని,వారు పండ్లు దొంగతనం చేయడం వలనే రామ రవణ యుద్ధం జరిగింది జరిగినట్లు మాట్లాడినందుకు, గతంలో కూడా చాలాసార్లు హిందూ దేవుళ్లపై అవహేళనగా మాట్లాడి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కారణంగా ప్రకాష్ రాజ్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినారు,ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యాదర్శి కొల్లూరు సంతోష్ కుమార్,మేకల కిరణ్,చిట్టవేణి సదయ్య, ఆగండ్ల శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చొప్పదండి, ఏప్రిల్19( జనంసాక్షి )** : ఇప్పుడున్న కాలంలో యువతకు ఆదర్శంగా 1977 పూర్వ విద్యార్థులు ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం ఆదర్శంగా నిలుస్తుందని రిటైర్డ్ ఉపాధ్యాయులు గుర్రం భూమారెడ్డి, కటకం భూమయ్య, రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో 1997 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏనుగు స్వామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా గుర్తు చేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు చేయడం అభినందియమని కొనియాడారు. ఇప్పటి కాలంలో ఉపాధ్యాయులను గుర్తించడం విద్యార్థులు మరిచిపోయారని 50 సంవత్సరాలు క్రింద ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులను గుర్తించడం అభినందనమని కొనియాడారు. ఇప్పుడున్న కాలంలో విద్యార్థులు మంచి భవిష్యత్తునెంచుకొని బావి భారత పౌరులు గా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మజి సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గాండ్ల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండలం సర్వల్లి తాండ గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సిరికొండ ఏప్రిల్ 19(జనం సాక్షి ).**సిరికొండ మండలం సర్పల్లి తాండ గ్రామం లోరాజూ ఆధ్వర్యంలో అన్నపూర్ణ జాతర వద్ద వరి కొనుగోలు కేంద్రం ను సర్పంచ్ చందర్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో రైతు సమైక్య అధ్యక్షులు గాదారి నర్సారెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేందుకు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యాలు తొందరగా కాట చేసి మిల్లులకు తరలించే పక్రియ వేగవంతం చేయాలనీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో పెద్ద వాల్గొట్ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ ఉపసర్పంచ్ ం రాములు సొసైటీ కార్యదర్శి గిరిరాజ్ నాయకులు సురేందర్ శ్రీనివాస్ సల్ల రాజారెడ్డి లాస్కర్ కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల భయంతో ఇబ్బంది పడుతున్న రైతులు

### వరి కొనుగోలు కేంద్రాలు తొందరగా ఏర్పాటు చేయాలి

**కథలాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి )** కథలాపూర్ మండల కేంద్రంలోని రైతుల ఆవేదనతో బిక్కుబిక్కుమంటూ ఆరు నెలలు పంటలు పండించి కళ్ళల్లో పోసిన వరి ఈ వాతావరణంలో మార్పు వల్ల వర్షం ఎప్పుడు వస్తుందో తెలియక భయంతో రైతులు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి, వరి కోతలు 75%పూర్తయినా ఇంకా రైస్ మిల్ అలాట్మెంట్ ఇవ్వలేదని ఎలాంటి ఏర్పాట్లు లేవని అధికారులను అడిగితే సరిఅయిన సమాధానం ఇవ్వడం లేదని, రైసమిల్ అలాట్మెంట్ మా చేతుల్లో లేదని చెప్పుతున్నారు, ఒకవైపు అకాల వర్షాలు రైతును కలవరపెడుతున్నా, ప్రభుత్వం కనికరం చూపడం లేదన్నారు రైతు ఐక్య వేదిక జిల్లా నాయకులు భూషణరావుపేట గ్రామ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, ముస్కు కృష్ణ, బెజ్జరాపు శేఖర్, కొండ శ్రవణ్,పుంద్ర గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు



# ఒమాన్ గల్ఫ్ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**ముస్తాబాద్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ ఒమాన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి ఘనంగా ఒమాన్ గల్ఫ్ దేశంలో నిర్వహించడం జరిగినది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రోగ్రాం ప్రారంభించడం జరిగినది . సుల్తాన్ ఆఫ్ ఒమాన్ ఇండియన్ ఎంబసీ అంబాసిడర్ జీవి శ్రీనివాస్ తెలంగాణ సమితి అధ్యక్షులు లక్ష్మణ్ కల్చర్ సెక్రటరీ రవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ గాలిగాని రాజు మహిళా చైర్మన్ అంజలి రెడ్డి ఒమన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంగ స్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ సాలాల వైస్ ప్రెసిడెంట్ రాకేష్ మాజీ ప్రెసిడెంట్ గిరి డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ మిషిన్ సందీప్ ఉమన్ అంబాసిడర్ జీవి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా నిర్వహించినందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేషనల్ ఒమన్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు .తెలంగాణ విన్ అధ్యక్షులు లక్ష్మణ్ రవి కల్చర్ సెక్రటరీ రవి.చైర్మన్ గాలిగాని రాజు మాట్లాడుతూ జయంతి కార్యక్రమానికి వచ్చిన భీమ్రావు సేవాసమితి మదర్ తెరిసా సేవాసమితి తెలుగు మహిళ సేవాసమితి తెలుగు గల్ఫ్ కమ్యూనిటీ ఒమాన్ సభ్యులకు దూర ప్రాంతాల నుండి వచ్చిన తెలుగు ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135 వ జయంతి నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం కానీ కొనియాడారు ఒమాన్ కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు గాలిగాని రాజు మహిళా చైర్మన్ అంజలి రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రంజిత్ సెక్రటరీ ఎల్లయ్య కోశాధికారి మహేందర్ ఇంచార్జ రాజలింగం విక్రమ్ శ్రీనివాస్ విజయ్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి గల్ఫ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ రమేష్ వాసంగి బేబీ ఇంద్రాణి నాగమణి తదితరులు అధిక సంఖ్యలో వచ్చి జయంతిలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి ఏప్రిల్ 19 (జనం సాక్షి)**రుద్రంగి మండలకేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్నీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ....రైతులు పండించిన పంటలకు మద్దతు ధర గ్రేడ్ ఏ రకం 2389,సాధారణ రకం 2369 ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని,వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు నాణ్యమైన విద్యుత్,ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అలాగే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.సన్న వడ్లుపండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు బోనస్ గా రూ.500 ఇస్తున్నదని తెలిపారు.రేషన్ దుకాణాల్లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.రైతుల పంటపొలాలు ఎండిపోకుండా ఉండేందుకు మూడుసార్లు ఎల్లంపల్లి నీటిని విడుదల చేయడం జరిగిందని గుర్తుచేశారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో,సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వార్డుమెంబర్లు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# త్వరలోనే సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనులు ప్రారంభం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి ఏప్రిల్ 19 (జనం సాక్షి)**త్వరలోనే సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనులు ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన విప్,పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత సమావేశం తర్వాత జరిగిన పనులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బండ్ నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అధికారులు విప్ కు సూచించారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల రైతులకు సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చే కీలక ప్రాజెక్ట్ అయిన కలికోట సూరమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు.పనుల అమలు పర్యవేక్షణకు ప్రతి 11 రోజుకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు.

## గంభీరావుపేట మండలం నుండి తెలంగాణ జాగృతిలోకి చేరికలు

### జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ఆధ్వర్యంలో




**గంభీరావుపేట ఏప్రిల్ 19(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం తో పాటు వివిధ గ్రామాల నుండి భారీ చేరికలు ఆదివారం రోజు జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలంనుండి.. మాజీరైతు సంఘ అధ్యక్షులు, పల్లె బాలయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,, యామన్న గారి పాపారావు, వెంకయ్య గారి శివమాల, కొట్టే లక్ష్మి, వెంకయ్య గారి వాణి, శివరాత్రి స్వరూప, వెంకయ్య గారి పల్లవి, కాల్వ రేఖ, సుశీల, అంజవ్వ, అనిత, లక్ష్మి, రేఖ, ఉషవ్వ,ను హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సాదరంగా ఆహ్వానించి కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు, రాజన్న సిరిసిల్ల జిల్లా జాగృతి నాయకులు కూర సురేష్ మాట్లాడుతూ, మహిళలకు పెద్దపీట వేస్తూ నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో సంపూర్ణంగా అందలేదు కాబట్టి,"ప్రశ్నించు"పోరాడు"పరిష్కరించు"అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు, వీరి వెంట జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్, జాగృతి నాయకులు ఎర్ర నర్సయ్య, రంగారావు పాల్గొన్నారు

## నెరవేరిన 30 సంవత్సరాల స్వంతింటి కల

- ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు

**గంభీరావుపేట ఏప్రిల్ 19 (జనం సాక్షి):** గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన సొంత ఇల్లు లేక చాలామంది నాన అవస్థలు పడుతూ కాలం వెళ్లదీసినారని ఒక్క ఇల్లు కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మంజూరు కాలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు, ఆదివారం రోజున రాజుపేట గ్రామంలో లబ్ధిదారులతో కలుపుకొని ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం లో పర్ష హన్మాండ్లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపిన సారే చీరే లను పర్ష హన్మాండ్లు లబ్ధిదారులకు అందించారు, అనంతరం పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ కారే విజయ రాజేందర్లు గత 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ కాలం వెళ్ళదేశారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరై సంవత్సరంలోపే నిర్మించుకొని ఈరోజు గృహప్రవేశం చేయడము హర్షినియమన్నారు, 30 సంవత్సరాల స్వంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు దిద్ది నవీన్, అల్లే రాజయ్య, దిడ్డి సతీష్, దిడ్డి బాలరాజు, ముడికే దేవ చంద్రం, ముడికె దేవయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు,



## పక్షవాతం బారినపడ్డ మాజీ అరుణోదయ కళాకారుడికి ఆర్థిక సహాయం

**గోదావరిఖని, జనంసాక్షి:** జనగామకు చెందిన మాజీ అరుణోదయ కళాకారుడు సంబోదు కొమురయ్య పక్షవాతం బారినపడి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నేపథ్యంలో ఆదివారం ఆయనను పరామర్శించి సహాయం అందించారు. విప్లవోద్యమ మాజీ నాయకుడు, సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న డాక్టర్ బండారి రాజ లింగన్న, అరుణోదయ కళాకారుడు జనగామ రాజనర్సు ద్వారా విషయం తెలుసుకుని వెంటనే మిత్రులతో కలిసి జనగామకు చేరుకుని కొమురయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు మందులు, కుటుంబ అవసరాల కోసం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కొమురయ్య సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయనను ప్రజా కళాకారుడిగా, ఉద్యమకారుడిగా కొనియాడారు. పల్లెల్లో దోపిడీ, అంటరానితనం, అసమానతలపై పోరాడుతూ, యువతలో విద్యాపై చైతన్యం కల్పిస్తూ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పాటల ద్వారా ప్రజలను మేల్కొల్పిన వ్యక్తిగా పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల సమస్యలు, ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా కొమురయ్య కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు మానవతా దృక్పథంతో స్నేహితులు, బంధువులు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్‌ని సద్వినియోగం చేసుకోండి

### ట్రాఫిక్ సిఐ కుమారస్వామి

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 19 ( జనం సాక్షి )** కరీంనగర్ భగత్ నగర్ లోని మల్లమ్మ మార్కెట్ ప్రక్కన గల విశ్వనాథ్ చేశాకడమీలో ప్రతి ఆదివారం ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ , చెస్ కోచ్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉచిత చెస్ కోచింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ సిఐ కుమారస్వామి మొదటి ఎత్తు వేసి ప్రారంభించి మాట్లాడుతూ చెస్ మేధోశక్తిని పెంపొందించే క్రీడగా అభివర్ణించి, ప్రతి విద్యార్థి చెస్లో మెలకువలు నేర్చుకోవాలని, కరీంనగర్ ప్రాంతం వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత క్యాంప్టన్ నిర్వహిస్తున్న అకాడమీ నిర్వాహకులను సిఐ అభినందించారు.ఈ క్యాంపునకు వివిధ ప్రాంతాల నుండి సుమారుగా 30 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది .కార్యక్రమంలో భాగంగా సీనియర్ చెస్ కోచ్ కొప్పర్తి శివయ్య, డి.పూజిత పాల్గొన్నారు




## చెట్లకు రేడియం స్టిక్కర్లను అంటిస్తున్న ఎస్సై గణేష్

**ముస్తాబాద్ ఏప్రిల్ 19( జనం సాక్షి)** రోడ్డు భద్రత అందరిది బాధ్యత అని ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై గణేష్ కోరారు. అరైవ్ అలైవ్. రోడ్డు భద్రత కార్యక్రమంలో ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గూడెం, కొండాపూర్, గ్రామాల మధ్య రోడ్డు మూల మలుపుల వద్ద ప్రమాదాలను నివారణకు చెట్లకు రేడియం స్టిక్కర్లను అంటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## బీసిఏ జాబితాలో గంగపుత్ర బెస్త గుండ్ల కులాల పేర్లు లేకపోవడం సరికాదు

### గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఉట్నూరు ప్రదీప్ కుమార్

**కమ్మర్పల్లి ఏప్రిల్ 19(జనంసాక్షి)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన ఆర్థిక సామాజిక అధికారిక జాబితాలో గంగపుత్ర బెస్త గుండ్ల కులాల పేర్లు బీ సి ఏ లో లేకపోవడం సరికాదని కమ్మర్పల్లి గుండ్ల సంఘం అధ్యక్షులు ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు.గంగపుత్ర బెస్త గుండ్ల కులాల పేర్లు అధికారికంగా బిసిఏ జాబితాలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సర్వేలో వెల్లడించకపోవడం బాధాకరమని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధికారులు వెంటనే స్పందించి ఈ తప్పిదాన్ని సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు శివకుమార్,రవీందర్, రాజేష్,గంగాధర్,రంజిత్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మాదాపూర్ ప్రీమియర్ లీగ్ - 2 క్రికెట్ టోర్నమెంట్లో

# మాదాపూర్ టీం ఘన విజయం



**గన్నేరువరం, ఏప్రిల్ 19 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మాదాపూర్ లో నిర్వహించారు. ఆదివారం చివరి రోజు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రమేష్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ మాదర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజం క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గత నెల రోజులుగా సర్పంచ్ విజయవంతానికి కృషి చేసిన గ్రామ క్రీడాకారులకు, ఆర్గనైజింగ్ టీంకు, పోలీస్ శాఖ వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రన్ రఫ్ గా నిలిచిన జట్టుకు పదివేల రూపాయలు,విన్నర్గా నిలిచిన జట్టుకు 20వేల రూపాయలు గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ అందజేశారు. వివిధ క్రీడాకారులకు మెమొంటో అందజేశారు. మాదాపూర్ గ్రామానికి సంబంధించిన క్రీడాకారులను మాజీ జెడ్పిటిసి మడుగుల రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మాదాపూర్ గ్రామ ఆదర్శ రైతు గొడుగు స్వామి యాదవ్, కాంతాల రాజిరెడ్డి, మాడుగుల రామకృష్ణారెడ్డి విజయం సాధించిన మాదాపూర్ టీంను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గత నెల నుండి దిగ్విజయంగా కొనసాగిస్తున్న మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాటర్ ట్యాంక్ ను ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పోలీసులకు విజ్ఞప్తి చేసిన భీమర లక్ష్మీనారాయణ తిరుమల దంపతులు





**చిగురుమామిడి ఏప్రిల్19(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన భీమర లక్ష్మీనారాయణ తిరుమల ఇంటిపై దాడి చేసి,వాటర్ ట్యాంకును ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఆదివారం పోలీసులను కోరారు.ఈ సందర్భంగా బాధితులు లక్ష్మీనారాయణ దంపతులు మాట్లాడుతూ భీమర లింగం అనే వ్యక్తితోపాటు మరో నలుగురు వ్యక్తులు వచ్చి తమ ఇంటిపై దాడి చేసి,వాటర్ ట్యాంక్ ను నల్లా పైపులను,విద్యుత్ వైర్లను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటి ముందు ఉన్న స్థలం వివాదంలో వారితో తమకు ప్రాణ భయం ఉందని,నిత్యం తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చిగురుమామిడి పోలీసులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని, పూర్తి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరుగుతున్నప్పటికీ వినకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు రోదించారు. ఇట్టి విషయంపై చిగురుమాడు పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఈ నెల 26 వరకు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు - కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన.. సిఎస్



**పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ,చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సెస్టోబాల్ క్రీడలో ప్రశంస పత్రాలు అందుకున్న గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి క్రీడలు జగిత్యాల జిల్లా మల్యాలలో జరుగుతున్న క్రీడల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాలు తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ బాధ్యులు ఓదెల్ యాదవ్ చేతి మీదుగా అందుకున్నారు. విద్యార్థులు ఎస్. వరసిద్దు , కే శ్రీనాథ్, సాయి చరణ్, జశ్వంత్, మహేందర్, మరియు సుప్రీత్ ప్రతిభ చాటారు. ఈ విషయం పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి, జాతీయస్థాయికి కూడా అర్హత సాధించాలని, వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని అభినందించారు. విద్యార్థుల పట్ల పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి ,ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి నరహరి అజ్మీర కు (పీహెచ్.డి)



**పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) :** వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుండి నరహరి అజ్మీర ంపీహెచ్.డి) పట్టా పొందారు. డా. పి. కామాక్షి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన పూర్తి చేశారు.డీప్ లెర్నింగ్ విధానాలను ఉపయోగించి ప్రొడక్ట్ రివ్యూల ఆధారంగా భావ విశ్లేషణ (సెంటిమెంట్ అనాలసిస్)లి అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధన కృత్రిమ మేధస్సు లి(ఆర్టికల్ ఇంటలిజెన్స్),లి సహజ భాషా ప్రక్రియ లి(నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్)లి రంగాలకు సంబంధించినది.నర్సంపేట మండలం, కమ్మపల్లి గ్రామంలోని చెక్రం తండాకు చెందిన నరహరి అజ్మీర, సాధారణ రైతు కుటుంబానికి చెందినవారు. ఆయన తల్లిదండ్రులు అజ్మీర నర్సయ్య, చిలకమ్మ.ప్రస్తుతం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మంథని లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా తన గైడ్ డా. పి. కామాక్షి కి, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, ప్రిన్సిపల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన తల్లిదండ్రులు అజ్మీరా నర్సయ్య, చిలకమ్మ మరియు భార్య కల్పన ప్రోత్సాహం ఎంతో గొప్పదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సహచరులు, మిత్రులు ఆయనను అభినందించారు.

## 22న గాంధీ భవన్ ఎదుట బిక్షాటన

### - ఉద్యమకారుల జేఏసి అధ్యక్షులు మట్టా రాజయ్య

**పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 న గాంధీ భవన్ ఎదుట బిక్షాటన కార్యక్రమం ఉంటుందని జిల్లా లోని ఉద్యమకారులు తరలి రావాలని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మట్టా రాజయ్య ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుర్తింపు ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఉద్యమ కారుల డిమాండ్ లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ప్రకటన తెలిపిన వారిలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మట్టా రాధ, ఉపాధ్యక్షులు శీలం శంకర్ , ప్రధాన కార్యదర్శి కట్టేకోల మధు , సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బండ సురేష్, కళ్ళెం లక్ష్మణ్ , పంత కాని రవి,సాంబ శివ రావు లతో పాటు పలువురు ఉన్నారు.

## అమ్మవారికి కానుకలు సమర్పించిన దాతలకు సన్మానం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 19(జనంసాక్షి) :** పట్టణ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ అసోసియన్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కల్వల మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవములు జరిగిన,సందర్భంలో అమ్మవారికి భక్తితో కానుకలు సమర్పించుకున్న దాతలకు ఆదివారం పురోహితులు వేద పండితులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యులు సుల్తానాబాద్ కార్పెంటర్ సంఘ సమావేశంలో పాల్గొన్న సభ్యులు కార్పెంటర్ సంఘం గౌరవాధ్యక్షులు,పూసాల ఆంజనేయులు, అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు, శ్రీమంతుల సంపత్, జూపాక కుమారస్వామి, పూసాల సత్యనారాయణ, శ్రీమంతుల సదానందం, వెల్ది గోపాల్, వెల్ది సదానందం,బాలయ్య, శివకుమార్, ప్రసాద్ సెట్, శ్రీనివాస్, అనిల్ కుమార్, సంతోష్ కుమార్,చంద్రసేన చారి పాల్గొన్నారు.సభ్యులకు అమ్మవారి కుంకుమ, స్వీట్లు, పంపిణీ చేసి పాల్గొన్న సభ్యులందరికీ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది.సన్మానించిన సభ్యులందరు వేద పండితులు పురోహితులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యులను ఘనంగా సన్మానించి సత్కరించినారు. పురోహితులు వారికి ఆశీర్వచనాన్ని అందించినారు.

# సేవలో అయ్యప్పను తరించండి..

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ..



**గోదావరిఖని, జనంసాక్షి :** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా జనరల్ బాడీ సమావేశం నూతన ఎన్నికల నిర్వహణ ఆదివారం మార్కండేయ కాలనీలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అఖిలభారతి అయ్యప్ప ధర్మ ప్రచార సభ గౌరవ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఈ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భేతి తిరుమలరావు ట్రస్ట్ మెంబర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా సమావేశంలో పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్యంగా అయ్యప్ప సేవే పరమావధిగా ఏబీఏపీ ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకోవడం నూతన కమిటీ నియామకం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతన కమిటీలో ఏబిఏపి సేవలు చేస్తూ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని (శబరిమల) నారాయణ తోడు లో జరుగు అన్నదాన కార్యక్రమానికి అందరూ సహకరించాలని అయ్యప్ప సేవలలో ముందుండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూతం రాజేష్, జనగామ తిరుపతి, వడ్డేపల్లి దినేష్, తుమ్మ సురేష్, పర్స రామస్వామి, కుమార్ మాతంగి లక్ష్మణ్ గురుస్వాములు వామన్ శర్మ ఆడపు లక్ష్మీనారాయణ రాములు గౌడ్ ఆర్ శంకర్ బిక్షపతి, సంపత్, పాల్గొన్నారు.

**అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నూతన కమిటీ:**
ఎన్నికల అబ్జర్వర్ గా భాస్కర రాజేశం పాల్గొని నూతన కమిటీ ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా అబ్బ గంగాధర్, ఉపాధ్యక్షులుగా పరస రామస్వామి, మారం బిక్షపతి జనరల్ సెక్రటరీగా కలవేని సర్వేష్,గౌరవ అధ్యక్షునిగా వామన్ శర్మ, పీఆర్ఓ దినేష్ వడ్డేపల్లి, జయింట్ సెక్రెటరీగా తిరుమల చారి, పెగడ శ్రీనివాస్, వాలంటరీ కమాండెంట్ గా కొమరవెల్లి రాకేష్, ట్రెజరర్ గా కోటరాజు,కార్యవర్గ సభ్యులుగా బయ్యపు ప్రభంజన్ రెడ్డి, జక్కుల సతీష్, పిల్లి సంపత్, నాగండ్ల రవికుమార్, సిద్ధ రాధాకృష్ణ, చల్లా రవీందర్ రెడ్డి, భూతం రాజేష్, జనగామ తిరుపతి, కెక్కర్ల లింగయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, ఏబిఏపి సభ్యులు పాల్గొన్నారు.




## హున్స గ్రామంలో ఘనంగా బసవేశ్వరుని జయంతి

**బోధన్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**
సాలూర మండలం హున్స గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత దేశ గొప్ప సంఘసంస్కర్త,కవి, తత్త్వవేత్త, అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుని జయంతి ఉత్సవాలను ఆదివారం గ్రామ సర్పంచ్ మర్కల్ శివకుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తుడిమే నగేష్, వార్డు సభ్యులు మురిగే శంకర్, దేశాయి శంకర్, మరిగే శివకుమార్, అలిగే దుర్పతిబాయి, సోమేశ్వర మందిరం చైర్మన్ ఇస్లాంపూర్ నగేష్, కాబ ఉమాకాంత్, కన్న విజయ్, రావణ్, కన్న ఉమా కాంత్, సిరిగిరి ప్రహ్లాద్, హ్పాన్నయప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సాలూర మండల కేంద్రంలో..**
సాలూరు మండల కేంద్రంలో ఆదివారం మహాత్మ బసవేశ్వరుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొక్కం లావణ్య రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, కొప్పర్తి క్యాంపు సర్పంచ్ మేదరిమెట్ల సతీష్, అల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి 12వ వర్ధంతి

**పెద్దపల్లి,ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దివంగత గీట్ల ముకుంద రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కునారం చౌరస్తా వద్ద వారి విగ్రహానికి వారి కుటుంబసభ్యులతో మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు వారితోపాటు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కౌన్సిలర్లు కుటుంబ సభ్యులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సాలూరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోధన్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**
సాలుర మండల కేంద్రంలో ఆదివారం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సొక్కం లావణ్య రవి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులు దళారుల పడకుండా ఉండడంతో పాటు మంచి గిట్టుబాటు ధరను అందించే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సర్పంచ్ సొక్కం లావణ్య రవి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, ఏపీఎం సాయిలు, కొప్పర్తి క్యాంపు సర్పంచ్ మేదరిమెట్ల సతీష్, అల్లె రమేష్, మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు తర్వాగా చేపట్టిలి

### కల్వకుంట్ల గోపాల్ రావు

**ముస్తాబాద్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)**



వేసవి దృష్ట్యా రైతులు ఇబ్బంది పడుతున్నరాని కొనుగోలు కేంద్రాలు ఏప్రిల్ నెలల్లో ప్రారంభం కానున్న మే నెల వస్తున్నా ప్రారంభంబించడం లేదుని తెలిపారు .మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాలరావు, మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా ఎండ ఎక్కవ ఉన్నది కాబట్టి, కొనుగోలు సెంటర్ లు ఏర్పాటు చేయాలి ఓరెస్ ప్యాకేట్లు మంచి నీళ్లు,ఏర్పాటు చేయాలని ప్రతి రైతుకు తాడిపత్రిలు అందించాలి కొనుగోలు కేంద్రాలలో తాడిపత్రి లేక చీరలు తెచ్చుకుంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే రైతులకు తాడిపత్రిలో అందించాలి. ఓ పక్క ఉరుములు మెరుపులతో రైతులు ఆందోళన చెందుతూ కంటిమీద కునుకు లేకుండా కాలం ఎలా తీస్తున్న రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు కొనుగోలు సెంటర్ లు ప్రారంభంబించ లేదని , ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోని తక్షణమే కొనుగోలు సెంటర్లు ప్రారంభంబించాలని కోరారు.



## బదనకల్ భద్రతకు ‘అలారం’ భరోసా!

### బదనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ అలారం లాక్‌లు పంపిణీ

**ముస్తాబాద్ ఏప్రిల్ 19 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల బదనకల్ గ్రామంలో గ్రామ సర్పంచి చిగురు నరేష్ ఆలయాలకు తాళాలు లాకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. గ్రామంలో ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి మీ గ్రామాన్ని ప్రజలను రక్షించే బాధ్యత సిసి ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరు సహకరించి దేవాలయాల్లో దుకాణాల ముందు ఇంటి ముందు ఏర్పాటు చేసుకుంటే దొంగలను అరికట్టవచ్చునని కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది.గ్రామాలలో దొంగతనాలను అరికట్టడం కోసం ఆలయాల్లో ఉన్నటువంటి విగ్రహాల పరిరక్షణ కోసం గ్రామంలోని ప్రజలు ఏదైనా ఇతర గ్రామాలకు వెళ్లే ముందు ఇలాంటి తాళాలు ఇంటికి వేసుకొని వెళ్తే చాలా సురక్షితంగా ఉంటుందని దొంగతనాలు అరికట్టవచ్చు అని ఎస్ఐ గణేష్ తెలిపినారు కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి

**చొప్పదండి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):**
తెలంగాణ చౌరస్తా వద్ద నడిరోడ్డుపై పద్మశాలి చేనేత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘం నాయకులు మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితకు వినతిపత్రం అందజేశారు. సెంటర్ లైటింగ్ నిర్మాణంలో భాగంగా చేపడుతున్న పనులలో పద్మశాలి చేనేత విగ్రహమును నడిరోడ్డుపై ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో చొప్పదండి పట్టణ కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం, మాజీ సీనియర్ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**చొప్పదండి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**
చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దళిత యువకుడు ఇటీవల వడదెబ్బ తగిలి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల ఓ ఆర్ ఆర్ పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్ , కట్టెకోల శ్రీనివాస్, బండారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

